KONNECTIONS

We make the right impact

Name of the Publication: Andhra Bhoomi

Date: 09.11.2014

Page No: 08

Edition: Hyderabad (Maheshwaram)

Headline: Blood donation gives new life

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

కందుకూరు, నవంబర్ 8: రక్తదానం చేసి మరో ప్రాణాన్ని బతికించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. శనివారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రీమియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హౌసింగ్ డెవలప్‌మెంట్ కంపెనీ ఎండి.మీర్‌నాసీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఎంఎల్‌ఏ తీగల కృష్ణారెడ్డితో కలసి ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మార్పులు సృష్టించడం సమాజానికి అదనపువిలువ జోడించడమేనని అన్నారు. సమాజంలో నేత్ర, రక్తదానాన్ని మించిన దానాలు లేవని ఆయన తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి వారి కుటుంబాల్లో సంతోషం నింపాలని ఆయన సూచించారు. యువతీ యువకులు ప్రమాదంలో ఉన్నవారిని గుర్తించి వారికి రక్తదానం చేసి బతికించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎంఎల్ఏ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ..నేటిసమాజంలో ప్రయివేటు యాజమాన్యాలు గ్రామీణ ప్రాంత ప్రజలకోసం వైద్యసేవతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. బాధ్యత కల్గిన ప్రతి పౌరుడు ఆరోగ్యం కోసం ఆలోచించి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం కోసం ఈ సంస్థ కృషి చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. మాక్స్‌ప్రాజెక్ట్ ఎండి మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు, సరూర్ నగర్, మహేశ్వరం మండలాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

రక్తదాన శిబిరంలో ఐదువందల మందికి పైగా పాల్గొన్నట్టు చెప్పారు. రెడ్‌క్రాస్ సొసైటీ, అపోలో వైద్య బృందాలు పాల్గొన్నాయని ఆయన తెలిపారు.